ఏదులాపురం మున్సిపాలిటీ కమిషనర్‌గా షఫీవుల్లా

ఖమ్మం వ్యవసాయం, జనవరి 28: ఇటీవల నూతనంగా ఏర్పడిన ఏదులాపురం మున్సిపాలిటీ కమిషనర్‌గా ఖమ్మం కార్పొరేషన్‌లో అసిస్టెంట్ కమిషనర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న అహ్మద్ షఫీహుల్లా మంగళవారం ఏదులాపురం పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ సెక్రటరీ నుంచి ఆయన బాధ్యతలు స్వీకరించారు. రూరల్ మండలంలోని ఏదులాపురం, పెద్దతండా, గుర్రాలపాడు, గుదిమళ్ల, చిన్న వెంకటగిరి, తెల్దారుపల్లి, మద్దులపల్లి, గొల్లగూడెం, బారుగూడెం, ముత్తగూడెం, రెడ్డిపల్లి, పోలేపల్లి(పార్టు) పంచాయతీలు మున్సిపాలిటీ పరిధిలోకి రానున్నాయి.

టీటీ జాతీయ పోటీలకు ఖమ్మం విద్యార్థులు

అభినందించిన కేఎంసీ కమిషనర్, డీవైఎస్‌వో

ఖమ్మం సిటీ, జనవరి 28: మధ్యప్రదేశ్ రాష్ట్రం ఇండోర్‌లో ఈ నెల 30 నుంచి నిర్వహించే జాతీయస్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలకు ఖమ్మం విద్యార్థులు ఎంపికయ్యారు. వారిలో పరిటాల జ్వలిత్, పిట్టల మోహిత్ కృష్ణ, షేక్ ఫజల్, గౌరిశెట్టి చార్విక్, మహ్మద్ అనస్, ఇలాప్రోలు తరుణ్, ఇలాప్రోలు హరి, కోటగిరి హితేశ్, అనుమోలు శ్రీయాన్, అనేం ఉజ్వల్, పర్స వన్సిక, గద్దల సిరి, బొంతు సాయి శివాని ఉన్నారు. వీరిని కేఎంసీ కమిషనర్ అభిషేక్ అగస్త్య, జిల్లా యువజన, క్రీడల అధికారి తుంబూరు సునీల్‌రెడ్డి మంగళవారం ప్రత్యేకంగా అభినందించారు. జాతీయస్థాయి పోటీల్లో రాణించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. జిల్లా టీటీ అసోసియేషన్ అధ్యక్షుడు బాలసాని విజయ్, గౌరవాధ్యక్షులు కొండా శ్రీధర్‌రావు, డాక్టర్ కూరపాటి ప్రదీప్, డాక్టర్ ఎంజీవి ప్రవీణ్ మాట్లాడుతూ.. అత్యుత్తమ ప్రతిభ కనబరిచి పతకాలు సాధించి సగర్వంగా ఖమ్మానికి రావాలని అన్నారు.

టీటీ క్రీడాకారులను అభినందిస్తున్న కేఎంసీ కమిషనర్ అభిషేక్

'మార్కెట్ అధికారులు, సిబ్బందిపై దాడులు సరికావు'

ఖమ్మం వ్యవసాయం, జనవరి 28: రైతుల కోసం నిరంతరం పనిచేస్తున్న వ్యవసాయ మార్కెట్ కమిటీల అధికారులు, సిబ్బందిపై దాడులకు దిగడం సరికాదని ఉమ్మడి ఖ మ్మం జిల్లా మార్కెట్ కమిటీ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు తాడెపల్లి కిరణ్‌కుమార్ అన్నారు. రెండురోజుల క్రితం మహబూబ్‌నగర్ జిల్లా అచ్చంపేట మార్కెట్ సెక్రటరీ, ఉద్యోగులపై జరిగిన దాడికి నిరసనగా ఖమ్మం మార్కెట్‌లో ఉద్యోగులు మంగళవారం భోజన విరామ సమయంలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమం చేపట్టారు. సంఘం నాయకులు హమాయత్ ఉస్సేన్, రెంటాల ప్రసాద్, ప్రవీణ్‌కుమార్, సృజన్‌బాబు, వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

నిరసన వ్యక్తం చేస్తున్న మార్కెట్ కమిటీ ఉద్యోగులు

మధిర వ్యవసాయ మార్కెట్ కమిటీ నియామకం

మధిర/ఎర్రుపాలెం, జనవరి 28: వ్యవసాయ మార్కెట్ నూతన పాలకవర్గాన్ని నియమిస్తూ రాష్ట్ర మార్కెటింగ్ శాఖ కార్యదర్శి రఘునందన్‌రావు నియామక ఉత్తర్వులను మంగళవారం వెల్లడించారు. మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ఎర్రుపాలెం మండలం రాజులదేవరపాడు గ్రామానికి చెందిన బండారు నర్సింహారావు, వైస్‌చైర్మన్‌గా వంగవీడు గ్రామానికి చెందిన ఐలూరి సత్యనారాయణరెడ్డి, డైరెక్టర్లుగా అద్దంకి రవికుమార్, వేల్పుల చెంచయ్య, బాణావత్ వెంకటరమణ, షేక్ షన్ను, తూములూరి నాగేశ్వరరావు, వంగాల రామారావు, వట్టికొండ రామకృష్ణ, బొంతు నారాయణగౌడ్, అనుమోలు వెంకటేష్, గుడేటి బాబురావు, యన్నం పిచ్చిరెడ్డి, వేమిరెడ్డి అనురాధను ఎన్నుకున్నారు.

బండారు నర్సింహారావు, మార్కెట్ కమిటీ చైర్మన్

31న మౌంట్‌ఫోర్ట్ స్కూల్ డైమండ్ జూబ్లీ ఉత్సవాలు

ఖమ్మం అర్బన్, జనవరి 28: ఖమ్మంలోని మౌంట్‌ఫోర్ట్ హైస్కూల్లో ఈ నెల 31న డైమండ్ జూబ్లీ ఉత్సవాలను నిర్వహిస్తున్న సందర్భంగా మంగళవారం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. డీఎంహెచ్‌వో కళావతిబాయి, ఎస్‌బీఐటీ – ఆర్జేసీ విద్యాసంస్థల చైర్మన్ గుండాల కృష్ణలు రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. పూర్వ విద్యార్థులు తమ పాఠశాలలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం, సమాజ సేవకు కృషి చేయడం గర్వకారణమని అన్నారు. పూర్వవిద్యార్థుల సంఘం బాధ్యులు ఆర్జేసీ కృష్ణ, లక్ష్మీనారాయణ, రమేశ్‌బాబు, రాంబాబు, ప్రవీణ్, భవాని, ప్రసాద్, బాలశౌరి, జాన్‌పాల్ తదితరులు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న డీఎంహెచ్‌వో, ఆర్జేసీ కృష్ణ

డయాలసిస్ బాధితుడికి ఆర్థికసాయం

మధిర, జనవరి 28: మధిర ఎలక్ట్రీషియన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తోటి ఎలక్ట్రీషియన్ మధిరకు చెందిన అఖిల్ ఆరోగ్య పరిస్థితి సరిగా లేక డయాలసిస్ చేయించుకోవాల్సి వస్తుంది. యూనియన్ తరపున రూ.10 వేలు మంగళవారం అందజేశారు. కార్యక్రమంలో ఎలక్ట్రీషియన్ యూనియన్ అధ్యక్షుడు కూరపాటి శ్రీనివాసరావు, ఎలక్ట్రీషియన్లు పట్టాభి, ఆశీర్వాదం, చిరంజీవి, కిశోర్, కిరణ్, వెంకటేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

CHANGE OF NAME

★I, MOHAMMAD JABEENA (Old Name) R/o. H.No.10-3-139, NEHRU BASTHI, KOTHAGUDEM, BHADRADRI KOTHAGUDEM, DIST TELANGANA-507101 changed my name as a SHAIK JABEEN (New Name) W/o SHAIK SABEER PASHA
KMM

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ప్రజలకు బండి సంజయ్ క్షమాపణలు చెప్పాలి'

రఘునాథపాలెం, జనవరి 28: పద్మ అవార్డుల ఎంపికల విషయంలో తెలంగాణ ప్రజాగొంతుక గద్దర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర సహాయక మంత్రి బండి సంజయ్ వెంటనే రాష్ట్ర ప్రజలకు క్షమాపణలు చెప్పాలని మాలమహానాడు బూడిదంపాడు జనరల్ సెక్రటరీ తాళ్లపల్లి మణిరత్నం డిమాండ్ చేశారు. కేంద్ర సహాయ మంత్రి వ్యాఖ్యలను తమ సంఘం తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. ఈ మేరకు గ్రామంలో మంగళవారం జరిగిన సంఘం సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ సాధన కోసం గద్దర్ తన పాటలతో ప్రజల్లో చైతన్యం కల్పిస్తూ ప్రజాగొంతుకగా తన జీవితాన్ని అంకితం చేశారని గుర్తుచేశారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ

నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు

సెల్ : 9182777073

నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు

సెల్ : 9182777616

న్యూ ఇండియా లిటరసీ కార్యక్రమం(ఎన్ఐఎల్‌పీ)లో భాగంగా నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా మార్చడం.. వయోజనులను పూర్తిస్థాయిలో గుర్తించి వారి దరికి అక్షరాలను చేర్చుతామని ప్రభుత్వం ప్రకటించినా.. పరిస్థితి అందుకు విరుద్ధంగా కనిపిస్తున్నది. న్యూ ఇండియా లిటరసీకి సిబ్బంది, బడ్జెట్ కొరత తీవ్రంగా వేధిస్తున్నది. నిరక్షరాస్యులైన వయోజనులను గుర్తించేందుకు క్షేత్రస్థాయిలో కూడా సహకరించే విభాగాలు లేని దాఖలాలున్నాయి. దీనిని పర్యవేక్షణ చేయాల్సిన వయోజన శాఖ సిబ్బంది లేక, ఖజానా ఖాళీగా ఉండడంతో సతమతమవుతున్నది. –ఖమ్మం అర్బన్, జనవరి 28

గుర్తింపు గగనమే!

- ఖమ్మం జిల్లాలో కొలిక్కి రాని కమిటీల ప్రక్రియ, భద్రాద్రి జిల్లాలో పూర్తి
- 'న్యూ ఇండియా లిటరసీ'కి సిబ్బంది, బడ్జెట్ కొరత
- ప్రభుత్వాలు నిధులు కేటాయించకపోవడంతో అధికారుల జేబులు గుల్ల

మండల్/ టౌన్ లిటరసీ మిషన్ కమిటీలను ఏర్పాటు చేయాలని కలెక్టర్లు మార్గదర్శకాలు జారీ చేశారు. మండల స్థాయిలో ఎంపీడీవో చైర్‌పర్సన్‌గా, ఎంఈవో మెంబర్ సెక్రటరీ, ఒక హెచ్ఎం, ఒక స్కూల్ టీచర్, ఒక మండల అధికారి ఇలా.. సభ్యులతో కలిపి కమిటీని ఎంపిక చేయాలి. దీనిని పూర్తి చేసేందుకు ఈ నెల 16న ఉత్తర్వులు రాగా, ఈ నెల 26వ తేదీలోగా కమిటీలు పూర్తి కావాల్సి ఉంది. అయితే భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కమిటీలు పూర్తి కాగా, ఖమ్మం జిల్లాలో మాత్రం కొలిక్కి రాని పరిస్థితి నెలకొంది. భద్రాద్రి జిల్లాలో 25,500 మందిని గుర్తించాలని లక్ష్యంగా పెట్టుకోగా.. 11 వేల మందిని గుర్తించారు. ఖమ్మంలో 33,400 మందిని గుర్తించాలనుకుంటే.. 15 వేల మందిని మాత్రమే గుర్తించారు. జిల్లాస్థాయిలో కలెక్టర్ చైర్‌పర్సన్‌గా, డీఈవో సెక్రటరీ, డీడీ స్థాయి అధికారి ప్రక్రియ మొత్తం సమన్వయం చేస్తూ పూర్తి చేసేలా మార్గదర్శకాల్లో పేర్కొన్నారు. అయితే వయోజన విద్య మాత్రం రెండు జిల్లాలకు కలిపి జిల్లా కార్యాలయంగా ఉంది. అది కూడా జడ్పీలోని అద్దె భవనంలో కొనసాగుతున్నది.

ఏపీఎంలకు సర్వే ఫారాలు అందజేస్తున్న డీడీ

సిబ్బంది లేరు.. బడ్జెట్ లేదు..

న్యూ ఇండియా లిటరసీ కార్యక్రమం విజయవంతంగా జరగాలంటే బడ్జెట్ కీలకం. అయితే ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా కేటాయించని పరిస్థితి నెలకొన్నది. కేంద్రం 60 శాతం, రాష్ట్రం 40 శాతం తమ వాటాగా నిధులు కేటాయించాలి. ఇప్పటివరకు కమిటీలు, సర్వేలు చేస్తున్న అధికారులే జేబుల్లోంచి డబ్బులు ఖర్చు పెడుతున్నారు. కార్యాలయ నిర్వహణ కూడా భారంగా మారింది. సర్వే ఫారాలు, ఇతర కాగితాలు కొనుగోల్లుకు డిప్యూటీ డైరెక్టర్ జేబులో నుంచి పెట్టుకోవాల్సవ వస్తున్నది. బడ్జెట్ పరిస్థితి అలా ఉంటే.. ఇక 20 మంది సిబ్బంది ఉండాల్సిన చోట నలుగురితో నడపాల్సి వస్తున్నది. ప్రాజెక్ట్ ఆఫీసర్‌గా పనిచేస్తున్న అనిల్ డీడీగా విధులు నిర్వర్తిస్తుండగా, ఒక ఏపీవో అనురాధ, మరో టైపిస్టు, ఒక అటెండర్ ఉన్నారు. రెండు రోజుల క్రితం జడ్పీ స్కూల్‌లో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న సుజాతను ఫారిన్ సర్వీస్‌పై సూపర్‌వైజర్‌గా నియమించారు. ఏడేళ్లుగా ఒకరు హైదరాబాద్ కార్యాలయంలో డిప్యూటేషన్‌పై పని చేస్తున్నారు. సూపర్‌వైజర్ నుంచి ఏపీవోగా పదోన్నతి పొందినా అక్కడే విధులు నిర్వర్తిస్తున్నారు.

నత్తనడకన తొలి విడత ప్రక్రియ

డీఆర్‌డీఏ పరిధిలోని ఏపీఎం, డీపీఎంల సహకారంతో సర్వే చేపట్టారు. మంగళవారం భద్రాద్రి జిల్లాలో ఎన్ఐఎల్‌పీ(న్యూ ఇండియా లిటరసీ ప్రోగ్రాం)పై సమావేశం నిర్వహించి కార్యక్రమ ఉద్దేశాలను డీడీ అనిల్ వివరించారు. 15 ఏళ్లు పైబడిన నిరక్షరాస్యులైన వయోజనులను గుర్తించి త్వరితగతిన వివరాలు అందించాలని కోరారు. ప్రస్తుతానికి తొలి విడతకు సంబంధించిన ప్రక్రియ నత్తనడకన సాగుతున్నది. గుర్తించిన అనంతరం వారికి రాయడం, చదవడం, చిన్నచిన్న లెక్కలు నేర్పిస్తారు.

మంద కృష్ణమాదిగ చిత్రపటానికి క్షీరాభిషేకం

క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

వైరాటౌన్, జనవరి 28: వైరా మున్సిపాలిటీలోని మంగళవారం మంద కృష్ణ మాదిగకి పద్మశ్రీ అవార్డు ఇచ్చినందుకు వైరా ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ ఆయన చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ముళ్ళపాటి సీతారాములు, పమ్మి తిరుమలరావు, వెంకట్, కరిశ తిరుమలరావు, రవి, కన్నెగంటి ఉస్సేన్, పూర్ణకంటి రామారావు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమిలో బోర్డ్ ఏర్పాటు

రెవెన్యూ సిబ్బంది ఏర్పాటు చేసిన బోర్డు

వైరాటౌన్, జనవరి 28: వైరా మున్సిపాలిటీ పరిధిలోని సర్వే నెంబర్ 98లో ప్రభుత్వ గుట్టను అక్రమంగా రిజిస్ట్రేషన్ చేశారని, ఆక్రమించిన స్థలం వద్ద వైరా తహసీల్దార్ కేవీ.శ్రీనివాస్, రెవెన్యూ సిబ్బంది మంగళవారం బోర్డులు ఏర్పాటు చేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు వైరా రెవెన్యూ సిబ్బంది బోర్డ్ ఏర్పాటు చేశారు.

ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన ఎన్‌హెచ్‌ఎం కేంద్ర బృందం

సత్తుపల్లిటౌన్, జనవరి 28: సత్తుపల్లి ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిని జాతీయ ఆరోగ్య మిషన్ పాపులేషన్ రిసెర్చ్ సెంటర్ కేంద్రబృందం రిసెర్చ్ ఆఫీసర్లు మురిగేషన్, సెంథిల్‌కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం సందర్శించింది. రెండేళ్లుగా ప్రభుత్వ ఆసుపత్రులకు ఎన్‌హెచ్‌ఎం నిధులు నిలిచిపోయినప్పటికీ ఆసుపత్రుల నిర్వహణ పనితీరును ఈ బృందం పరిశీలించింది. ఆసుపత్రి సిబ్బంది పనితీరు, పనిముట్ల నిర్వహణ, ఓపీ, ఐపీ సేవలు, మాతా శిశు సంరక్షణ సేవలు, ఎన్‌హెచ్‌ఎం పోర్టల్‌లో అన్ని విభాగాల ఆన్‌లైన్ సేవల పనితీరును పరిశీలించింది. కార్యక్రమాల నిర్వహణ, నాణ్యతను బట్టి నిధులు వస్తాయని తెలిపారు. పెనుబల్లి, నేలకొండపల్లి సీహెచ్‌సీలు, ముస్తాఫానగర్ అర్బన్ పీహెచ్‌సీతో పాటు, బోదులబండ, చెన్నూరు, కూసుమంచి పీహెచ్‌సీలు, లంకపల్లి, చిన్నకోరుకొండి, మజ్జుగూడెం, ఆయుష్మాన్ ఆరోగ్యమందిర్ హెల్త్ వెల్‌నెస్ సెంటర్లలో జాతీయ ఆరోగ్యమిషన్ సేవలపై పరిశీలించామని వారు తెలిపారు. కార్యక్రమంలో ఎన్‌సీడీ జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ డీ.రామారావు, ఎన్‌హెచ్‌ఎం జిల్లా ప్రోగ్రాం అధికారి మేకల దుర్గ, ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ కే.వెంకటేశ్వర్లు, డాక్టర్ సురేశ్‌నారాయణ్, నర్సింగ్ సూపరిండెంట్ రాధాకృష్ణకుమారి, హెచ్ఎన్ హైమావతి పాల్గొన్నారు.

ఆసుపత్రిలో రికార్డులను పరిశీలిస్తున్న కేంద్రం బృందం సభ్యులు

కోళ్లకు వైరస్ రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

పెనుబల్లి, జనవరి 28: సీజన్‌గా వచ్చే వైరస్‌లు కోళ్లకు రాకుండా యాజమానులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పశువైద్యశాఖ అధికారులు సూచించారు. మండలంలోని వీఎం.బంజర, కొత్తకారాయిగూడెం గ్రామాల్లో కోళ్ల ఫారాలను పరిశీలించి వైరస్‌లు సోకకుండా తగిన సూచనలు, సలహాలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం పెనుబల్లి పశువైద్యశాలలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. పశువైద్యశాఖ జాయింట్ డైరెక్టర్ కే.సత్యనారాయణ మాట్లాడుతూ కోళ్ల కోసం షెడ్లు వేసి చల్లగాలి శోకకుండా పరదాలు ఏర్పాటుచేయాలని, ఎప్పుడు శుభ్రత, పరిశుభ్రత పాటించాలన్నారు. వైరస్ ఏ విధంగానైనా సోకవచ్చన్నారు. ప్రస్తుతం సీజన్‌లో కోళ్లు చనిపోతున్న దృష్ట్యా శ్యాంపిల్స్ సేకరించామని, మూడు, నాలుగురోజుల్లో చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. సమావేశంలో హైదరాబాద్ ల్యాబ్ అధికారులు విజయభాస్కర్‌రెడ్డి, శిరీష, అడిషనల్ ఏడీ అరుణ, సత్తుపల్లి ఏడీ ప్రవీణ్‌కుమార్, స్థానిక పశువైద్యాధికారిని వీ.సృజన పాల్గొన్నారు.

మాట్లాడుతున్న పశువైద్యశాఖ జేడీ సత్యనారాయణ

ఖమ్మం మార్కెట్‌లోకి 'హ్యుందాయ్ క్రేటా ఎలక్ట్రిక్'

రఘునాథపాలెం, జనవరి 28: మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా నూతన వాహనాల తయారీ దిగ్గజ సంస్థ హ్యుందాయ్ నూతన మోడల్ ఎలక్ట్రిక్ కారును మార్కెట్‌లోకి తీసుకొచ్చింది. 'క్రేటా ఎలక్ట్రిక్' పేరుతో మిడ్ సైజ్ ఎస్‌యూవీ కారును ఆవిష్కరించింది. ఈ కొత్త మోడల్ కారు ఆవిష్కరణ కార్యక్రమం ఖమ్మంలోని హ్యుందాయ్ షోరూంలో మంగళవారం జరిగింది. భారత్ హ్యుందాయ్ గ్రూప్ సంస్థల చైర్మన్ కేసా సుభాశ్‌చంద్రబోస్, ఎస్‌బీఐ ఖమ్మం రీజినల్ మేనేజర్ లింగస్వామి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఖమ్మం డిప్యూటీ జనరల్ మేనేజర్ హనుమంతరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. భారత్ హ్యుందాయ్ సీఈవో శయనకృష్ణ, పలు బ్యాంకుల ఫైనాన్షియర్లు పాల్గొన్నారు. నూతన వాహన విశిష్టతలను సీఈవో శయనకృష్ణ వివరించారు.

హ్యుందాయ్ క్రేటా ఎలక్ట్రిక్ వాహనాన్ని ఆవిష్కరిస్తున్న చైర్మన్ సుభాశ్‌చంద్రబోస్

నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలి

ఎర్రుపాలెం, జనవరి 28: నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాతపెన్షన్ విధానం ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో మంగళవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టి అనంతరం తహసీల్దార్ శారదకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షుడు గురునాథరెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న ఈ కొత్త పెన్షన్ విధానంతో ఉద్యోగ, ఉపాధ్యాయులకు మేలు జరగదని, యూపీఎస్ విధానం చాలా లోప భూయిష్టంగా ఉందని తెలిపారు. కార్యక్రమంలో పీఆర్‌టీయూ ఎర్రుపాలెం మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బీ.మదన్మోహన్‌రెడ్డి, ఎం.బాబురావు, నాయకులు ఎస్.సంగిరెడ్డి, నాగరాజు, ఫిలిప్, చిన్నప్ప, ఎస్‌కే.రమేశ్, రాఘవ, సుమన, దత్తాత్రేయ, వెంకటనారాయణ, మధుసూదన్‌రెడ్డి, అప్పిరెడ్డి, శ్రావణి, నిహాల్ పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న పీఆర్‌టీయూ నాయకులు

శ్రీపాల్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలి

పెనుబల్లి, జనవరి 28: పీఆర్‌టీయూ తరపున ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్న పింగళి శ్రీపాల్‌రెడ్డి విజయంతోనే ఉపాధ్యాయులు, విద్యారంగ సమస్యలు పరిష్కారమవుతాయని మాజీఎమ్మెల్సీ బీ.మోహన్‌రెడ్డి, సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు పి.వెంకటరెడ్డి అన్నారు. మంగళవారం కల్లూరులో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా శ్రీపాల్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.రంగారావు, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాకాల రమేశ్, షేక్ చాంద్‌సాహేబ్, నాయకులు ఎండీ. మౌలానా, పఠాన్ రహీం, బోబోలు శ్రీనివాసరావు, బీరవల్లి శ్రీనివాసరావు, పోట్రు మధుసూదన్‌రావు, ఎంవీకే. జ్యోతి, చిత్తలూరి సోమేశ్వరరావు, ముత్తమాల సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

అల్పాహారం పంపిణీకి రూ.20 వేల వితరణ

రఘునాథపాలెం, జనవరి 28: మండలంలోని కోయచలక ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు అల్పాహారాన్ని అందించేందుకు డాల్ఫిన్స్ డయాగ్నస్టిక్ సెంటర్ బాధ్యులు రూ.15 వేలను, గ్రామానికి చెందిన మడుపు బ్రహ్మం రూ.5 వేలను వితరణ చేశారు. ఈ మొత్తాన్ని హెచ్ఎం శిరీషకు దాతలు మంగళవారం అందజేశారు. దీంతో దాతలకు హెచ్ఎం, విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. డాల్ఫిన్స్ డయాగ్నస్టిక్స్ సెంటర్ బాధ్యులు డాక్టర్ సురేశ్, డాక్టర్ కిరణ్ ఈ అల్పాహార కార్యక్రమాన్ని ప్రారంభించారు.

త్రిషను అభినందించిన నవభారత్ డిగ్రీ కళాశాల యాజమాన్యం

సత్తుపల్లిటౌన్, జనవరి 28: మలేషియాలో ఈ నెల 18 నుంచి ఫిబ్రవరి 2 వ తేదీ వరకు జరుగుతున్న అండర్–19 ఉమెన్స్ వరల్డ్‌కప్‌లో సూపర్–6 మ్యాచ్ లో స్కాట్లాండ్‌పై భారత్ క్రికెట్ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తూ 59 బంతుల్లో 110 పరుగులు సాధించి నాటౌట్‌గా నలిచిన కొత్తగూడెం జిల్లా భద్రాచలం పట్టణానికి చెందిన గొంగడి త్రిషను స్థానిక నవభారత్ డిగ్రీ కళాశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది అభినందించారు. అండర్–19 వరల్డ్‌కప్‌లో సెంచరీ చేసి ప్రపంచంలోనే తొలి మహిళ గొంగడి త్రిషను ఆదర్శంగా తీసుకొని వివిధ రంగాల్లో తమ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని నవభారత్ కళాశాల విద్యార్థులను ప్రిన్సిపాల్ ఎల్ఎస్.రెడ్డి, చైర్మన్ జీ.నర్సింహారెడ్డి, కరస్పాండెంట్ జేవీ.లింగారెడ్డి కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు మహిళా సమాఖ్య ఎస్‌ఎఫ్ఐడబ్ల్యూ సమావేశం

వేంసూరు, జనవరి 28: మహిళా హక్కులు, మహిళా సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ మహిళా సమైక్య ఎస్‌ఎఫ్ఐడబ్ల్యూ జిల్లా జనరల్ బాడీ సమావేశం బుధవారం ఉదయం 10:00 గంటలకు ఖమ్మం సీపీఐ కార్యాలయం గిరిప్రసాద్‌భవన్‌లో జరుగుతుందని మహిళా సమైక్య సత్తుపల్లి డివిజన్ కన్వీనర్ షేక్ రంజాన్‌బీ తెలిపారు. మంగళవారం వేంసూరులో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడారు. సమావేశంలో మహిళా సమైక్య రాష్ట్ర, జిల్లా నాయకులు పాల్గొంటున్నారని పేర్కొన్నారు. సమావేశంలో అంజమ్మ, వెంకటమ్మ, సీతమ్మ, విజయలక్ష్మీ, శ్రీలక్ష్మీ, రమణ, జమలుమ్మ, చందమ్మ, వాణి తదితరులు పాల్గొన్నారు.

ఏదులాపురం పాఠశాలకు ఐడీబీఐ కంప్యూటర్ల వితరణ

ఖమ్మం రూరల్, జనవరి 28: మండలంలోని ఏదులాపురం ఉన్నత పాఠశాలకు ఐడీబీఐ జనరల్ మేనేజర్ వెంకటేశ్ ఎనిమిది కంప్యూటర్లు, ఇన్వేటర్‌ను మంగళవారం అందజేశారు. ఆయన మాట్లాడుతూ ఇష్టంతో చదివి మంచి ప్రయోజకులై తల్లితండ్రులకు, ఊరికి మంచి పేరు తీసుకరావాలన్నారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు దండి సురేశ్, హెచ్ఎం శివకుమారి, అసిస్టెంట్ జనరల్ మేనేజర్ వెంకటరావు పాల్గొన్నారు.

వేంసూరు చేరిన ఎమ్మార్పీఎస్ ప్రచారరథం

వేంసూరు, జనవరి 28: ఎస్సీ వర్గీకరణకు సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని కోరుతూ జనవరి 7న ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ప్రారంభమైన ప్రచారరథం మంగళవారం వేంసూరు మండలానికి చేరుకుంది. ఈ సందర్భంగా నాయకులు మర్లపాడు రింగ్‌సెంటర్ వద్ద స్వాగతం పలికారు. ఎమ్మార్పీఎస్ నాయకుడు కలపాల ఏసు మాట్లాడుతూ పల్లెపల్లెనా దళిత వాడల్లో ముమ్మరంగా ప్రచారం చేస్తున్నామన్నారు. ఫిబ్రవరి 6న ప్రచారజాత ముగుస్తుందన్నారు.

పీడీఎస్‌యూ రాష్ట్ర జనరల్ కౌన్సిల్

కొణిజర్ల, జనవరి 28: ఫిబ్రవరి 4, 5 తేదీల్లో భద్రాచలం పట్టణంలో జరిగే పీడీఎస్‌యూ రాష్ట్ర జనరల్ బాడీ కౌన్సిల్ జయప్రదం చేయాలని పీడీఎస్‌యూ ఖమ్మం జిల్లా నాయకుడు శ్రీకాంత్ పిలుపునిచ్చారు. కొణిజర్ల మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం పీడీఎస్‌యూ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ పోస్టర్స్‌ను ఆవిష్కరించారు. ప్రసాద్, వెంకటేష్, హరీష్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

పద్మశ్రీ వనజీవి దంపతులకు సన్మానించిన సీఎం రేవంత్‌రెడ్డి

ఖమ్మం రూరల్, జనవరి 28: రంగారెడ్డి జిల్లా ప్రొద్దుటూరు గ్రామంలో ఏర్పాటు చేసిన ఎక్సీరియన్ పార్క్ ప్రారంభోత్సవానికి మంగళవారం పద్మశ్రీ వనజీవి (దరిపెల్లి) రామయ్య, జానమ్మ దంపతులు హాజరయ్యారు. పార్క్ యజమాని రందేవ్ ఆహ్వానం మేరకు హాజరైన వనజీవి దంపతులను సీఎం రేవంత్‌రెడ్డి, సినీ హీరో చిరంజీవి, ఎంపీ సీఎం రమేశ్ పుష్పగుచ్ఛాలు అందజేసి, శాలువాలతో సత్కరించారు. వనజీవి కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుందని సీఎం తెలిపారు.

సీఎం రేవంత్‌రెడ్డి, చిరంజీవితో వనజీవి రామయ్య దంపతులు

మల్లెమడుగు పాఠశాలలో వైద్యశిబిరం

ఖమ్మం రూరల్, జనవరి 28: మండలంలోని మల్లెమడుగు పాఠశాలలో మంగళవారం వైద్యారోగ్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైద్యశిబిరాన్ని డీఎంహెచ్‌వో డాక్టర్ బీ కళావతిబాయి ప్రారంభించారు. డాక్టర్ బాలకృష్ణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ఒక్కో టీం ప్రతిరోజు 50మంది విద్యార్థులకు సీబీపీ బ్లడ్ గ్రూపింగ్, ఆర్‌బీఎస్, ఎల్ఈడీ, లిపిడ్ ప్రొఫైల్, థైరాయిడ్, లంగ్స్, సీబీఎస్ తదితర వైద్య పరీక్షలు నిర్వహించి ఫలితాలతో కూడిన హెల్త్‌కార్డును అందజేస్తామన్నారు. కార్యక్రమంలో హెల్త్ కోఆర్డినేటర్ కృష్ణయ్య, డీఐవో డాక్టర్ చందునాయక్, వైద్యులు రవింద్రనాయక్, నీలోఫర్ సుల్తానా, ఉపాధ్యాయులు, వైద్యరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో డాక్టర్ కళావతిబాయి

రాష్ట్రస్థాయి అబాకస్ పోటీలకు ఆరాధ్య

కొణిజర్ల, జనవరి 28: ఇటీవల ఖమ్మంలో నిర్వహించిన అబాకస్ జూనియర్ విభాగంలో ఖమ్మం జిల్లాస్థాయిలో స్థానిక సమత సూపర్‌జెమ్స్ విద్యార్థిని గండమాల ఆరాధ్య ప్రతిభ కనబరిచింది. ఫిబ్రవరి 2న హైదరాబాద్‌లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు విశ్వం ఎడ్యుటెక్ సంస్థ వారు తెలిపారు. ఈ సందర్భంగా ఆరాధ్యను ప్రిన్సిపాల్ కొనతం ఉమాశంకర్, అబాకస్ ట్రైనింగ్ ఉపాధ్యాయునులు స్రవంతి, మరియమ్మ, రంజాన్‌బీ, భూలక్ష్మీ అభినందించారు.

ఆరాధ్యను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ ఉమాశంకర్

కాంగ్రెస్ పార్టీకి మాజీకౌన్సిలర్ రాజీనామా

మధిర, జనవరి 28: మధిర మున్సిపాలిటీ పరిధిలోని 19వ వార్డు మాజీ కౌన్సిలర్ ధీరావత్ మాధవి వ్యక్తి గత కారణాల వల్ల కాంగ్రెస్ పార్టీకి మంగళవారం రాజీనామా చేశారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు తన రాజీనామా పత్రాన్ని పంపించినట్లు ఆమె తెలిపారు. 19వ వార్డు ప్రజలు తనపై నమ్మకం ఉంచి సేవ చేసే అవకాశం కల్పించారని పేర్కొన్నారు.

ఆరోగ్య మిషన్ ఆధ్వర్యంలో కళాజాత

పెనుబల్లి, జనవరి 28: జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆదేశాల మేరకు జాతీయ ఆరోగ్య మిషన్ ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని లంకాసాగర్ పీహెచ్‌సీ పరిధిలోని టేకులపల్లి, ఏరుగట్ల, భవన్నపాలెం గ్రామాల్లో సతీశ్, పుల్లారావు కళాబృందంచే కళాజాత, జానపద ప్రదర్శన నిర్వహించారు. అనేక రకాల వ్యాధులపై ప్రజలను చైతన్యపరిచి ముందస్తు జాగ్రత్తలు వైద్య ఆరోగ్య శాఖ అందిస్తున్న వైద్యసేవలను వివరించారు. కార్యక్రమంలో జిల్లా మాస్ మీడియా డెమో సాంబశివారెడ్డి, హెచ్ఈవో శ్రీనివాసరావు, ఎంఎల్‌హెచ్‌సీ సౌజన్య, ఏఎన్ఎంలు మంగతాయమ్మ, నాగమణి, కళాకారులు ఆరంపుల సతీశ్, పాతకోటి నర్సింహారావు, చేకూరి నాగేశ్వరరావు, నారాటి చంద్రమోహన్, కొమ్ము రమ్మ, పెద్దపాక రాము, పాల్గొన్నారు.

సోషల్ వెల్ఫేర్ ప్రిన్సిపాల్‌కు సన్మానం

బోనకల్లు, జనవరి 28: గణతంత్ర దినోత్సవం రోజున కలెక్టర్ నుంచి ప్రశంసాపత్రం అందుకున్న సోషల్ వెల్ఫేర్ ప్రిన్సిపాల్ పీవీ.పద్మావతిని మంగళవారం యూటీఎఫ్ బోనకల్లు మండల కమిటీ ఆధ్వర్యంలో సత్కరించారు. గతంలో కూసుమంచి మండల సోషల్ వెల్ఫేర్ ప్రిన్సిపాల్‌గా విధులు నిర్వహించి టెన్త్, ఇంటర్‌లో వంద శాతం ఫలితాలు సాధించేందుకు కృషి చేశారు. యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి గుగులోత్ రామకృష్ణ, మండల అధ్యక్షుడు చిన్న రంగారావు, ఉపాధ్యక్షుడు పీ.గోపాలరావు, మండల ఆడిటర్ పీ.నర్సింహారావు, మండల కార్యదర్శి జీ.నిర్మల, నాయకులు సద్దా బాబు, పీ.రాణి, శశికళ, కే.లక్ష్మణరావు, ఏ.అంజయ్య పాల్గొన్నారు.

పద్మావతిని సత్కరిస్తున్న యూటీఎఫ్ నాయకులు

'రైతునేస్తం వీడియో కాన్ఫరెన్స్'

కొణిజర్ల, జనవరి 28: మండలంలోని తనికెళ్ల రైతువేదికలో రైతునేస్తం వీడియో కాన్ఫరెన్స్‌ను మంగళవారం నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అపరాల సాగు, వ్యవసాయ మౌలిక వనరుల నిధి రైతులతో నేరుగా జరిగే వీడియో కాన్ఫరెన్స్‌లో డీఏవో ధనసరి పుల్లయ్య పాల్గొన్నారు. రైతులందరూ ప్రతి మంగళవారం జరిగే రైతునేస్తం ప్రోగ్రాంలో పాల్గొని వ్యవసాయంపై ఉన్న అపోహలను నివృత్తి చేసుకోవాలని డీఏవో తెలిపారు. అనంతరం మొక్కజొన్న పంటలను పరిశీలించి తీసుకోవాల్సిన సస్యరక్షణ చర్యలపై వివరించారు. కార్యక్రమంలో ఏడీఏ పుల్లయ్య, ఏడీఏ కరుణశ్రీ, ఎంఏఓ బాలాజీ, ఏడీఏ ఆఫీస్ టెక్నీషియన్ అనిల రైతులు పాల్గొన్నారు.

మొక్కజొన్న పంటను పరిశీలిస్తున్న అధికారులు

రేషన్ కార్డులో కొత్త పేర్ల నమోదు

ముదిగొండ, జనవరి 28: రేషన్ కార్డుల్లో కుటుంబ సభ్యులను చేర్పించేందుకు దరఖాస్తు చేసుకోవాలని తహసీల్దార్ సునీత ఎల్జిబెత్ అన్నారు. మంగళవారం తహసీల్దార్ కార్యాలయంలో ఆమె మాట్లాడారు. కుటుంబ సభ్యులను చేర్చాలనుకునే వారు దగ్గరలోని మీ సేవాలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కుటుంబ సభ్యులను తొలగించాలనుకునే వారు తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తు ఇవ్వాలని సూచించారు.


మాట్లాడుతున్న తహసీల్దార్